The Sakshi Date:- 21/04/2023

# ఎయిర్‌పోర్ట్ మెట్రోకు ఇంజినీరింగ్ కన్సల్టెన్సీ



సాక్షి, సిటీబ్యూరో: ఎయిర్‌పోర్ట్ మెట్రోకు జనరల్ ఇంజినీరింగ్ కన్సల్టెంట్‌గా సిస్ట్రా, రైట్స్, డీబీ ఇంజినీరింగ్ సంస్థల కన్సార్షియంను ఎంపిక చేసినట్లు హెచ్‌ఎంఆర్‌ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సిస్ట్రా సంస్థ ఫ్రాన్స్, రైట్స్ భారతీయ రైల్వేలు, డీబీ జర్మనీ దేశాలలకు చెందిన ప్రముఖ ఇంజినీరింగ్ దిగ్గజ సంస్థలు కావడం విశేషం. జనరల్ కన్సల్టెంట్ ఎంపిక కోసం మొత్తం ఐదు అంతర్జాతీయ కన్సార్షియాలు పోటీపడ్డాయి. చివరకు సిస్ట్రా నేతృత్వంలోని కన్సార్షియం విజేతగా నిలిచింది. ఈ కన్సార్షియం సాంకేతికంగా అత్యధిక మార్కులు పొందడంతో పాటు, ఇంజినీరింగ్ కన్సల్టెన్సీ సేవలను అందించేందుకు గాను రూ. 98.54 కోట్లు కోట్ చేసినట్లు ఎండీ తెలిపారు. ఇది పోటీలో పాల్గొన్న ఇతర సంస్థల కన్నా తక్కువ అని పేర్కొన్నారు. అయిదు అంతర్జాతీయ కన్సార్టియంల సాంకేతిక సామర్థ్యాన్ని, అనుభవాన్ని పరిగణనలోకి తీసుకొని సిస్ట్రా నేతృత్వంలోని కన్సార్టియంను ఎంపిక చేశారు. ఎయిర్‌పోర్ట్ మెట్రో నిర్మాణానికి అవసరమైన ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్ టెండర్ డాక్యుమెంట్లను త్వరలోనే తయారు చేస్తుందని ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.